# భం గురువాణి

01 జనవరి, 2026 సంచిక-249




## అహంకారం

మానవుడు తనలో దట్టంగా ఉన్నటువంటి అజ్ఞానంతో కూడినటువంటి అహంకారాన్ని నాశనం చేసుకోవాలి. ఇది చాలా భయంకరమైనటువంటిది. ప్రతి మనిషికి ఈ అహంకారం ఉంటుంది. ఇది ఒక కారం అని చెబుతారు పెద్దలు, ఎందుకంటే చూడండి ఇక్కడ ఆశ్రమంలో ఉన్నటువంటి కొంతమంది శిష్యులు ఎర్రటి బ్యాడ్జీలు పెట్టుకొని కర్ర పట్టుకొని మిగతా శిష్య భక్తాదులను అజమాయిషి చేస్తూ ఉంటారు. ఎందుకంటే వాళ్లకు ఒక బ్యాడ్జి ఇచ్చినారు దానితో వాళ్లకు అహంకారం వచ్చేస్తుంది. కానీ ఈ పరమ పవిత్రమైనటువంటి ఆశ్రమంలో వినయ విధేయతలతో ప్రేమతో సేవ చేసుకోవాలి అంతేకానీ అహంకారంతో ప్రవర్తించరాదు.

ఇక్కడకు నేను వచ్చాను, నేను అనుకోవచ్చు ఇన్ని వేల మంది నన్ను చూడటానికి ఈ ఆశ్రమానికి వచ్చారు, నా యొక్క తపశక్తి వలననే ఇంతమంది ఇక్కడికి వచ్చారు అని, అలా అనుకుంటే నాకు కూడా అహంకారం ఉన్నట్టే. చూడండి ఒక పాత్రలో బియ్యం ఉడుకుతుంటాయి, ఆ బియ్యం ఇలా భావిస్తుంది, నా యొక్క శక్తి ప్రభావం చేతనే ఎంత బాగా ఉడుకుతున్నాను నేను అని. నిజానికి బియ్యానికి ఆ శక్తి ఉందా? పాత్ర క్రింద నిప్పు ఉండి దాని యొక్క ప్రభావం చేత అది ఉడుకుతుంది.

కాబట్టి మనం ఏ పని చేసినా మన వెనక ఒక దివ్యమైన శక్తి పని చేస్తూ ఉంది, ఆ శక్తి ప్రభావం చేతనే అంతా జరుగుతూ ఉంది, మనం చేస్తున్నది ఏమీ లేదు, మనం తోలుబొమ్మలం మాత్రమే అని గ్రహించి ఈ అహంకారాన్ని నాశనం చేసుకున్న వారే ధీరులు. ‘నేను’ అనే అహంకారాన్ని వీడితే స్వర్గానికి పోవచ్చు అంటారు మహానుభావులు. కనుక మానవులలోని ఈ అహంకారాన్ని తొలగించే శక్తి ఒక్క సద్గురువుకే ఉంటుంది. కనుక శిష్య భక్తాదులారా మీరంతా కూడా ఒక సద్గురువును ఆశ్రయించి మీలోని అహంకారాన్ని నాశనం చేసుకొని, సన్మార్గంలో ప్రయాణించగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను

Ego is a dangerous quality found in everyone. People sometimes feel proud because of small positions or power, but real service should be done with love and humility. Whatever we achieve happens because of a divine power working behind us. We are just instruments. When we remove the feeling of “I” and destroy ego, we grow spiritually. A true spiritual teacher (Sadguru) can help us remove ego and follow the right path.